

# సంయుక్త

ఏవైనా దాచుకోవాల్సి వస్తే, హృదయంలో ఉన్నంత చోటు ప్రపంచంలో మరెక్కడా లేదు. దాచింది అప్పుడప్పుడూ తట్టి చూపిస్తుంటుంది మనసు. ఇలాంటివి ఇంకెన్నైనా గుండెలో ...విడివిడిగా ... వేటికవే భద్రంగా ఉండిపోతాయి.

కరుడు గట్టిన నా గుండెనంతా ఆక్రమించుకున్నది సంయుక్త — కాదు. సంయుక్త నా చేతుల మీదుగా పోవాలన్న కోరిక!

నేను అమృతం ఒలికించినట్టు నవ్వుతానంటారు. గంగి గోవులా ఉంటానంటారు. నా అంత నిమ్మళమైన మనిషి కనపడలేదంటుంటారు. పేరుకు తగ్గవాణ్ణని మెచ్చుకుంటుంటారు.

అవును. "అమృతం" నా పేరే!

గతమనే కవ్వం నా అంతరాత్మను చిలుకుతూ ఎప్పటికప్పుడే తేలుస్తూ వచ్చిన సత్యం...సంయుక్త నా చేతుల మీదుగా పోవాలని. కాదు—నా చేతుల్లో పోవాలని.

నా పేరు అమృత మంటే నాకే బాగోలేదు.

బ్యాండ్ యూనిట్లో పని చేస్తున్న నేను వేకువనే మోగించే 'బుగిల్'తో

## ఎమ్మెస్సార్. మూర్తి

రెజిమెంట్ సైన్యమంతా మేల్కొంటుంది. రాత్రికి మళ్ళీ ఇంత సైన్యాన్నీ 'బుగిల్'తో జోకొడతాను.

అయినా, ఇలాంటి వెన్నెల రాత్రులొస్తే... ఇంకా...ఇంకా.. సంయుక్తని చంపలేక పోయానన్న జలదరింపుతో నాకు మాత్రం నిద్ర పట్టదు.

ససేమిరా సంయుక్త నిద్రపోనివ్వదు.

• • •

మా పల్లెకీ, పైడిగంటకీ మధ్య చిరంజీవి కృష్ణవేణి నడుస్తుంటుంది. పలచగా ఇళ్ళున్న పైడిగంట...ఒకప్పటి గొప్ప "ఆరామ" మయిన పసిడిగంట! ఆ ఊరిని చూస్తుంటే విరిగిపోయి నాసిపోయిన ఇంతెత్తు బుద్ధ విగ్రహం గుర్తు కొస్తుంది.

ఎగిరే కృష్ణమ్మ పైట మీద మేము నడిపే బోటు చోటు చేసుకోవడానికి ఎంత సులభంగా తెడ్లు వేసినా, మా ఒళ్ళంతా కండలు తిరిగి పోయాయి. అయినా, మా కప్పుడు పదహారేళ్ళే! కాకపోతే పదిహేడు.

సాధారణంగా పైడిగంట నుంచి మా పల్లె మీదుగా ఇంకా పైకి పోవాల్సిన వాళ్ళు ఎక్కువగా పొద్దున్నే ఉంటారు కనక, పల్లెలో సందకాడ కూడు తిని పైడిగంటొచ్చి పడుకునే వాళ్ళం.

పైడిగంటలో నది కానుకునే పెద్ద ప్రాకారం. ఒకప్పటి జమీందారుల ఆ బంగళా ప్రహరీని తాకుతున్న నది అలలు ఆ ఇంట్లో ఉండిపోయిన మనుష్యుల లోతుల్ని చిన్నగా చెబుతుంటాయి. ప్రాకారం లోపలి వైపు గోడ కానుకునే కొబ్బరి చెట్లు హుందాగా నిలబడి చూస్తుంటాయి. పెళ్ళిళ్ళకి కొబ్బరి

మట్టలు, మంగళ కార్యాలకి మామిడాకు అంతా ఆ ప్రాంగణం నుండే. ఇవికాక, ఎప్పుడు చూసినా కొత్త ముత్తయిదువులా ఉండే గంగరావిచెట్టు ఎంత ఎత్తో! ఎప్పుడు చూసినా ఎర్ర చిగుళ్ళతో కిలకిలా నవ్వినట్టుంటాయి పూలు. చెట్టు కొమ్మ ఒకటి కృష్ణవేణిని సింగారిస్తున్నట్టు నీళ్ళ మీదికి వంగింది. సరిగ్గా కొమ్మ కింద మా కోసమే నన్నట్టు చిన్న మండపం ఉంది. నదిలో ఈదుకుంటూ వస్తే తప్ప మండపం మెట్లు ఎక్కలేము. లేదా, జమీందారు గారి బంగళా నుండి దారి ఉంది. ప్రాకారంలో ఒక చిన్న ద్వారాన్ని, మండపాన్ని కలుపుతున్న ఆ నాటి సున్నపు మెట్ల దారి పాచి పట్టి ఉంది. మండపం ఎక్కి కూచుంటే ఇటు దూరంగా మా పల్లెలో విసంధ్యవేళల్లో పొగ...అల్లంత దూరంలో నడకలో చెదిరి పోతున్న కుచ్చెళ్ళలా కృష్ణమ్మ నీళ్ళు. ఇటు వెనక కోట బురుజులా భయం పుట్టించే దొరగారి ప్రహరీ గోడ.

అంత పెద్ద భవనంలో అనంతయ్య కాపరం తప్ప ఎవరూ ఉండరు. అదీ ఆ ఇంటి నట్టిపెట్టుకుంటే తప్ప జీవితం గడవదు కనక. అనంతయ్యకి ఆ ఇంటి గుట్టు తెలియకపోయినా, దాని అంతస్తులు తెలుసు. ఆ ఇంటాయన అసలు మామూలు జమీందారు కాదట. చంద్ర వంశపు రాజులట. శ్రీ చక్రవర్తి సంబంధీకులట. వంశపారంపర్యాలన్నీ చెల్లాచెదరై చెదురు మదురుగా ఉన్న వాళ్ళిప్పుడు కొందరు జైపూర్‌లోను, కొందరు మైసూరులోను, మద్రాసులోను ఉన్నారట. తనకి జీతం టంచనుగా వస్తుందట. తమ తెలుగుతనం గుర్తు చేసుకోవడానికి దొరవారు వస్తుంటారని అనంతయ్య అంటుంటాడు. "వస్తే వచ్చేడు . . . మమ్మల్ని మండపం ఎక్కద్దు అనడు గదా" అనే వాళ్ళం. ఆ మండపమే మాకు రాత్రి పూట స్థానం—దానిలోనే కలలు కనడం నేర్చుకున్నాము. కంటినిండా నిద్రపోయేవాం.

నాన్న 'పెద్దబాలశిక్ష' స్వయంగా చెప్పేడు. చాలా. మమ్మల్ని కనలేక కనలేక కంటూ కన్ను మూసిన అమ్మని మా కేమాత్రం బాధ కలిగినా ఆప్యాయంగా 'అమ్మా' అంటూ కేకవేసి చెప్పుకునేంత ఇంగితజ్ఞానం వచ్చింది.

అందరూ మమ్మల్ని బాలగంధర్వులని ఎందుకంటున్నారో అసలు తెలీదు. రాత్రి పూట మండపంలో తమ్ముడు బిళ్ళంగోడు వాయించేవాడు. ఇక సరే—నేను తోడుగా కుండదరువు. మా సంగీతంతో ఎవరు పరవశులవుతున్నారో తెలియని వయసు. చదివిన వాళ్ళనీ, చదువు రాని వాళ్ళనీ చెవులప్పగించి నిలబెట్టే పాండిత్యం 'పూర్వజన్మ సుకృత' మంటుంటే, నేను ఆనందంగా కుండమీద తమాషాగా ముక్తాయింపు ఇచ్చేవాణ్ణి. బిళ్ళంగోడుని అలవోకగా పెదాల మీదనించి తీస్తూ తమ్ముడు కళ్ళు మూసుకుని నవ్వేవాడు.

మా పాండిత్యం ఏపాటిదో మాకు తెలియదు కానీ, ఆమధ్య వసంతంలో దారి తప్పి వచ్చిన ఒక నెమలి దొరగారి తోటలో కలవరంగా అరిచింది. అందరూ వెళ్ళి చూశారట. ఆ సాయంత్రం మామూలుగానే మా బిళ్ళంగోడు కచేరీ మొదలయింది. తోటలోని నెమలి గొంతుక మారింది. కలవరమంతా పోయినట్టు మా మండపంలో బెరుగ్గా వాలింది. ఆనందంతో మాకు అంత చల్లని వేళలోనూ చెమట పట్టింది. మా కచేరీ వింటూ ఆ కాస్త బెరుకుతనం వదిలేసి పురి విప్పి నాట్యమాడుతుంటే, దాన్ని తనివితీరా కౌగిలించుకోవా లనిపించింది.

మొత్తానికి అది మమ్మల్ని విడిచి వెళ్ళలేదు. దొరగారి తోటలోనే మకాం పెట్టింది. వెతుక్కుంటూ వచ్చిన పోతు సంబరపడి ఉంటుంది. అప్పట్నించీ ఆ ఇద్దరూ మా పిలవని చుట్టాలు. మా పాట వాటి ఆటని చోద్యంగా చెప్పుకునే వాళ్ళు. అవి మాలో ఎంత కలిసిపోయాయంటే, ఏ కాస్తంత గుబులు పుట్టించే వెన్నెల కాస్తున్నా, బిళ్ళంగోడు వాయించమని తమ్ముణ్ణి అడిగేవి. నా కుండమీద గిరేవి.

"తోటలో పాముల బెడద తప్పిందయ్యా . . . ఈసారి దొరవారొస్తే నెమళ్ళు చూసుకుని ఎంత మురిసిపోతారో. . .ఉత్తరం కూడా వ్రాశాను" అన్నాడు అనంతయ్య.

ఆ వారం తిరక్కముందే . . .

మసక వెన్నెల్లో మెరిసిన మెరుపు కంటి రెప్పల్ని తటాల్న ఒక క్షణం మాయించినట్టు . . . మిణుగురు పురుగు చీకట్లో ఒంటిమీద చక్కిలిగిలిగా జారుతున్నట్టు . . . ఒంట్లోని రక్తం పాదరసమైనంత బరువుగా ఊపిరి సలపనట్టు అనిపించింది... అలా




నాగేశ్వరీ వారి నవలా నవరత్నాలు!
ఆంధ్రుల అభిమాన రచయిత్రి
జొన్నలగడ్డ లలితాదేవి నవలామణిదీపాలు
జీవన సంధ్యలో ప్రణయరాగం
(ఆదివారం వారపత్రిక సీరియల్) ............ రూ. 9.00
శ్రీకమలంలో సిరిరాణి ............ రూ.10.00
వేసవి మల్లెలు ............ రూ.10.00
హృదయ వీణ ............ రూ.10.00
పద్మపత్రం ............ రూ.10.00
విజయగీతిక ............ రూ.10.00
కళాప్రపూర్ణ లత సాహిత్యం
శత్రు బంధం ............ రూ.15.00
గిరిజశ్రీ భగవాన్ రచన
డామిట్! ఈకథ మళ్ళీ మొదటికొచ్చింది!..... రూ.11.50
సీతాలక్ష్మరాజ్ రచన
స్పాంజి బొమ్మ ............ రూ. 9.00
నాగేశ్వరీ పబ్లికేషన్స్
కాళేశ్వరరావురోడ్, సూర్యారావుపేట,
విజయవాడ-2
SUVARNA

చూడగానే . . .

మనుషులు తాకితే మాయమైపోవు నేమో అనిపించే బంగారు పిచుక!

బంగారానికీ, పిచ్చుక్కీ సంబంధ మేమిటో సంయుక్తని చూసిన తర్వాత తెలిసింది. నిజంగా ఇలాంటివి నా కంత బాగా తెలీవు. తమ్ముడు రంజితం సంయుక్తని చూపించి చెపితే తెలిసింది.

సంయుక్త ఎంత అందంగా ఉందంటే అంత వరకూ మమ్మల్ని ఆకట్టుకున్న నీలినెమళ్ళు ఏదో పరిగ పిట్టల్లా అనిపించాయి.

మేడమీద ప్రహరీ గోడ కానుకుని సంయుక్త మమ్మల్ని చూసింది. చాలా రోజుల్నుంచీ మే మేదో తనకి తెలిసినట్టు పలకరింపుగా నవ్వింది. మేము తెడ్లు వేస్తుంటే ఆశ్చర్యపోయింది. మా కచేరీ వింటూ విస్తుపోతున్నట్టు గడ్డం కింద చెయ్యి అన్చింది.

మరీ కాళ్ళొడ్డంలేదేమో . . .ఒకరోజు ఒక తాడు రెండు చేతుల్లోనూ తీసుకుని, కాళ్ళకిందనుండి తలమీదుగా ముందుకి తిప్పుతూ ఎంత వేగంగా . . . హాయిగా ఎగిరిందో! ఎర్రని పూలు రవికె . . .ఎద హద్దుల్ని మధ్యలో బిగిస్తున్న రెండు కుచ్చులు . . కుచ్చులు ఎంత అందంగా ఎగిరాయో!

రంజీ పెద్దగా ఈల వేయడానికి ఊపిరి బిగపడుతున్నాడు. నేను ఆపబోయే లోపలే వాడి ఈల సంయుక్తని ఆపడమేమిటి, వాడు కనపడకుండా నీళ్ళలో దూకడమేమిటి వెంట వెంటనే జరిగాయి. తాటిని వదలకుండానే ఎడంచేత్తో ముఖం మీద పడుతున్న వెంట్రుకల్ని సవరించుకుంటూ విసురుగా ఇటు చూసి . . .గిరుక్కున తిరిగి విసవిసావెళ్ళిపోతున్న సంయుక్తని నీళ్ళలో ఉండే తల పైకెత్తి చూసిన రంజితం అన్నాడు: "నెమళ్ళొచ్చాక తోటలో పాములేవనుకున్నాంగదరా . . .!"


ఆ రోజు సంయుక్తకి రెండుజడలు—పొడవాటివి...నాకు నచ్చింది కాదు. వాడి భయానికీ, ఆ అమ్మాయి కోపానికీ సరిపోయింది.

రంజితం నల్లగా పోత పోసినట్టుంటాడు. ఎర్రగా ఉంటానని నేనంటే వాడికి వల్లమాలిన ప్రేమ, గౌరవం. నలుపు ఎరుపుకంటే తక్కువనినమ్మతూ నన్ను 'అన్నయ్యా' అంటూ పిలుస్తాడు.

అసలు సంయుక్త కట్టు తీరే వేరు. అదే మమ్మల్నింత ఆకట్టుకుంది. సన్నని నడుము మరింత సన్నగా కనిపించేట్టు ఆ పరికిణీ మక్కెలమీద అతికించినట్టుటుంది.—అదీ మీగాళ్ళదాకానే కదా! ఎన్ని కుచ్చెళ్ళో...నడుస్తున్నప్పుడు అవి తన ఒంట్లోనే ఒక భాగంగా అనిపిస్తూ పురి విప్పుతున్న ట్టుంటాయి. ఇక రామ రామ...పై టన్న మాటే లేదు. కుచ్చుల రవికె. కుచ్చులు గుండె మధ్య అలా ఇలా సాగుతుంటాయి. పైగా గజ్జెలు! కాలు ఇక ఒక చోట ఎలా నిలుస్తుందీ?!

ఒక రోజు సాయంత్రం ప్రాకారం తలుపు తీసుకుని, పరికిణీ ఇంకాస్త పైకి ఎత్తిపట్టుకుని మెట్లమీద జాగ్రత్తగా నడుచుకుంటూ మండపం లోకి వచ్చింది. ఆ పాటికే మేము బోటుని ఒడ్డుకు లాగి, మండపం మెట్లెక్కి కట్టు పంచెల్ని మార్చుకోవడం కోసం తటపటాయిస్తున్నాము. నవ్వుతూ తను అటు తిరిగింది. గబగబా బిళ్ళగోచీలు బిగించుకుని మండపం ఎక్కాము. నా కాళ్ళు వణుకుతున్నాయి. నా వెనకే రంజీ.

దొరగారు చూస్తే ఇంకేమన్నా ఉందా! పలకరింపుగా నవ్వింది. తలలు



ఎందుకు వంచుకున్నావో అర్థం కాదు.

"మా తోటలోని నెమళ్ళు మీవి అట గదా!" పట్టి పట్టి పలుకుతున్నట్టున్న ఆ మాటలు వింటుంటే అంత పెద్ద పిల్లనీ పట్టుకుని బుగ్గలు సాగదీయా లనిపించింది.

తాయెత్తు కట్టుకున్న మెడ లోని ఎర్ర దారాన్ని రెండు చేతులతోనూ తిప్పుతూ "కావాలా?" అన్నాడు రంజీ.

నవ్వుతూ తల పైకీ, కిందికీ ఆడించింది. కళ్ళు ఆర్పింది.

రంజితం "అమ్మా" అని ముద్దుగా అంటూ నవ్వుతూనే తల అడ్డంగా తిప్పాడు.

తనకి కోపం వచ్చింది గానీ, మరుక్షణంలోనే సాయం నుంది. నావైపు చూసి, "ఇస్తారా" అంది.

"నాతో వస్తే తీసుకుపొండి" అన్నాను.

వెంటనే "అవి రావుగా" అన్నాడు రంజీ.

"అయితే నా తోటలోకి రానివ్వను" అంది. గూటి బిగించింది.

రంజీ ముఖం తెల్లబోయింది.

ఆలోచించి నే నన్నాను: "మీరు బంగళాని నా నదిలో కట్టేరు. కొంచెం వెనక్కి జరుపుకోండి."

"భలే ... అలా ... అదీ ..." అన్నాడు రంజీ నవ్వుతూ.

అంతే—ముఖం అటు తిప్పుకుంది.

నే ననుకున్నంతా అయింది. దొరగారు చూసిన ట్టున్నారు. "సంయూ" అంటూ కేక వేశారు. నా గుండెలు బితుకు బితుకు మంటుంటే ఒకర్నొకరు చూసుకున్నాం. సంయుక్త నవ్వుతూ అలాగే ... చిన్నగా ... పరికిణీని మీగాళ్ళపైకి ఎత్తి పట్టుకుని జాగర్తగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

•   •   •

ఎన్నో రోజుల్నుండి మరో బోటు చేయిస్తే బాగుండు ననుకుంటున్నాము. ఒక రోజు పనిమీద వేకువనే వెళ్ళి రాత్రి పొద్దుపోయి వచ్చాను. మండపంలో ఆలోచిస్తూ కూర్చున్న రంజీ నేను రాగానే 'ఈ రోజు సంగీతం లేదు, గింగీతం లేదు' అంటూ కాళ్ళు ఎడాపెడా పరజాపి పడుకున్నాడు. నేను లేకపోతే వాడికి తోచదు. అయినా ఉడికించాలని "పిచ్చుక కనపడలేదా ఏమిటి?" అన్నాను. "అహఁ, అది కాదు" అన్నాడు కళ్ళు మూసుకునే.

ఆమడ దూరం నడిచిన మీదట నాకు అలసటగా ఉంది.'సంగతు లేమి'టని అడిగాను. "దొరగారి తోటలో కొబ్బరి బొండాలు కోయడానికి పిలిపించా" రన్నాడు. "ఎంతిచ్చా" రన్నాను. "ఛీ—వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకుంటానా" అన్నాడు. సంతోషించా న్నేను. నాకు మాగన్నుగా నిద్ర పడుతోంది.

"ఒరేయ్, అన్నయ్యా ... నువ్వెలా ఉంటావో తెలుసా?" అడిగాడు, అదేదో విచిత్ర మన్నట్టు.

నవ్వుతూ "నీలాగే నల్లగా ఉంటాయి" అన్నాను.

"బంగారం గిన్నెలో ఉన్నప్పుడు నల్లటి నువ్వులు ఎలా మెరుస్తాయో చూశావా?"

ఏమిటి—వీడు కలవరిస్తున్నాడని ఒళ్ళు పట్టుకుని చూశాను. వెచ్చగా ఉంది. నుదుటి మీద చెయ్యి వేస్తుంటే అన్నాడు మళ్ళీ:

"సంయుక్త ఒళ్ళో బంగారం గిన్నె... గిన్నెలో మెరుస్తున్న ..."

జుత్తు సవరిస్తూ అన్నాను: "రేపు మనాయుళ్ళి కషాయం తప్పదు. అట్టే వాగకు—పడుకో..." నా దుప్పటి కూడా తీసి కప్పి, అప్పటికే మగతగా ఉన్న నేను అలానే నిద్రపోయాను.

•   •   •

ఇంకా తెల్లవారలేదు. వికృతంగా అరుస్తున్న నెమలి అరుపుంకి లేచాను. పక్కన రంజీ లేడు. చూసి చూసి విసుగెత్తాను. కరకర పొద్దెక్కుతోంది. బోటు దగ్గర లేదు. నేను బోటు వెయ్యాల్నా,వద్దా అని ఆలోచిస్తున్నాను. నాకు చెప్పకుండా ఎక్కడికీ వెళ్ళడు. అటూ, ఇటూ తేరిపార చూస్తుంటే అనంతయ్య కేకేశాడు, దొరగారు రమ్మంటున్నా రంటూ. 'రంజితం కనపడ్డాడా' అని యథాలాపంగా అడిగాను. వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు.

చుట్టు తిరిగి బంగళా నడవలోకి వెళ్ళాను. కొత్తగా చేసిన వెదురు తడికల బోనులో నెమళ్ళు నన్ను చూసి కేరింతలు కొట్టాయి. అంటే తీసుకు వెళు తున్నా రన్న మాట! నాకు పిచ్చి కోపం వచ్చింది. కాళ్ళ కింద ఎండు టాకులు గలగల్లాడుతుంటే నెమ్మదిగా నడుస్తున్నాను. నా ఒంటి మీద ఎప్పటి లాగే చొక్కా అంట లేదు. బిళ్ళగోచీ... ఒళ్ళొక్కసారి చూసుకుని, ఎడందండ చేతిమీది తాయెత్తుని సర్దుకున్నాను. పనిమనిషి "లోపలికి రమ్మంటున్నా" రన్నది. తటపటాయిస్తూ వెళ్ళాను.

పెద్ద గది...కప్పు ఎంత ఎత్తో!

రెండు కాళ్ళు సోఫామీద పెట్టి దొరగారు బద్ధకంగా కూర్చున్నారు. లావుగా, ఎర్రగా, ఎండవట్టు ఎరగనట్టే ఉన్నారు. తెల్ల లాల్చీ, తెల్ల పంచె ... బుర్రమీసాలు ... మెడలో బంగారం గొలుసు మెరుస్తోంది.

నన్ను చూడగానే కాళ్ళు దించాడు.

"రం ... జి ... తం" అన్నాడు వినీ వినబడనట్టు.

"తమ్ముం" డన్నాను.కళ్ళువేపుచూశాను. రాత్రంతా నిద్రలేనట్లు వాచి ఎర్రగా ఉన్నాయి. పొడిగా దగ్గాడు. దగ్గరికి రమ్మన్నట్టు తల ఆడించాడు.

"పర్వాలేదు" అన్నాను.

"దగ్గరికి రా." పిలిచాడు.

వెళ్ళాను. కూర్చో అన్నట్టు చెయ్యి చూపించాడు. పక్కనే ముక్కాలిపీట ఉంది. అయినా అలానే చేతులు కట్టుకుని నిలబడ్డాను.

"రాత్రి ... ఇక్కడికి ..." తల వంచుకుని చెపుతున్నాడు, గోళ్ళమీది రంగో, ఉంగరాల రాళ్ళనో చూసుకుంటూ. "రంజితం వచ్చాడు .. నెమళ్ళని చూసి పోవడానికి వచ్చి ఉంటాడు— ఎలా చెప్పను ... ఛీ ... ఏ పురుగో ... పుట్రో కరిచి ఉంటుంది."

"రంజితం ... ఎక్కడ? ... ఏడీ ..." గాభరాగా అడిగాను.

"నేనే చూశాను. లోపలికి తీసుకొచ్చాను. కానీ అప్పటికే ..."

"అబద్ధం. రంజితంఎక్కడున్నాడు?" రెట్టించాను.

పక్క గదివేపు చెయ్యి చూపించాడు. ఆ గదిలోకి ఒక్క ఉదుటున జొరబడ్డాను. నవ్విన వాడు నవ్వినట్టే ... నా రంజితం ... నిర్జీవంగా ...

ఒళ్ళు తడిమాను. ఎర్రపంచె ... బిళ్ళగోచీ ... మెడలో ఎర్ర దారంతో తాయెత్తు ... కళ్ళు ... భోళ్ళుమన్నాను.

ఏడుస్తున్న నా వీపు మీద చెయ్యి పడింది. కన్నీళ్ళతో మసక మసగ్గా కనబడే దొరగారి కళ్ళల్లోకి చూశాను. వికృతంగా చూసి ఉంటాను. కళ్ళు దించుకున్నాడు.

"విధికి ఎవరేం చేస్తారు ... మా ఇంట్లో... మే మున్నప్పుడు ... ఇలా జరగడం ... చ్చ ... చాలా దుఃఖంగా ఉంది. పోయిన వాళ్ళు రారు. జరగవలసింది ఆలోచించు. ఇదుగో ... ఈ..."

ఆయన చేతిలో పైకం చూశాను. 'ఛీ! వాళ్ళ దగ్గర డబ్బు తీసుకుంటావా' అన్నాడు రంజితం... రాత్రే... ఆయన ఉదారత్వానికి నేను పూరడిల్లి వళ్ళే కృతజ్ఞతగా కళ్ళలోకి చూశాను. చూపులు కలుసుకున్నాయి.

అబద్ధం! ఆ చూపులో అదేమీ లేదని నా కళ్ళు గమనించి అదే విషయం లోతుగా అడిగి ఉంటాయి. తల దించుకున్నాడు.

ఒక క్షణం ఆలోచించాను. ఆ వేగం నన్ను ఆపలేదు. ధారవగా, స్వతంత్రంగా దబాయించి మరీ అడిగాను. "సంయుక్త ఏదీ?"

తల ఎత్తలేదు.

"సంయుక్త ... ఎక్కడుంది?' రెట్టించాను.

పలకలేదు.

ఆవేశంతో భుజాలు పట్టుకుని కుదిపాను. "రంజీ చావలేదు. చంపారు. మీరే చంపారు."

నా చేతుల్ని వణుకుతున్న తన చేతుల్లోకి తీసుకుని ఏదో చెప్పబోయాడు... గుటక మింగాడు.

"సంయుక్తని నేను చూడాలి" అన్నాను, నిర్ధారణగా. అప్పటికే రొప్పుతున్నాను.

నిజం చెప్పమంటున్న నా చూపుం వాడికి తట్టుకోలేక పోయాడేమో ... లేక వాళ్ళ అమ్మాయిని పేరుపెట్టి పిలిచే అధికారం లేదనో... నా కళ్ళలోకి కోపంగా చూస్తూ అన్నాడు: "అవును. మీ వాడు బరి తెగించి రాత్రి గదిలో జొరబడ్డాడు. రాజసం ఇంకా దానిలో చావలేదు గనక తన్ను తాను రక్షించుకోబోయింది ... ఆ గందరగోళంలో చీకట్లో ఏ ఆయువుపట్టో గడపకి కొట్టుకుని ఉంటుంది..." ఆవేశంగా ముగించాడు. ముఖం కందింది. మళ్ళీ అటువైపు తిరిగాడు.

"అవ లివన్నీ నీకు చెప్పాల్సిన అవసరం ఏమిటి? ... తీసి నదిలో పారవేస్తే సరిపోయేది ... కానీ ..."

నా గొంతులో తడి ఆరిపోయింది. గుడ్లప్పగించి ఎటో చూస్తున్నాను.

"సంయుక్తని ఒకసారి చూస్తాను." నా పిడికిలి బిగియడం చూశాడు.

దొరలో చలనం లేదు. నాలో చలనం లేదు.

ఇద్దరం నెమళ్ళ రొదకి ఉలిక్కి పడ్డాము.

సంయుక్తని చూపించ డన్న నిర్ధారణకి వచ్చాను. వెళ్ళి ఆ కొత్త బోనుని ఒక తన్ను తన్నాను. తడికె గుండా నెమళ్ళు బయట పడ్డాయి. విరిగిన తడికె వెదురు పుల్ల గుచ్చుకున్న నెమలి బాధగా అరిచింది. అలా ఏడు

# బీదవారలకు శుభవార్త!



డాక్టర్ ఎస్. ఎస్. రావు,
మా వైద్యశాల
ప్రధాన వైద్యులు.

ఏ వ్యాధైనా, వ్యాధి పేరు అర్థంగాక పోయినా, సంవత్సరముల తరబడి బాధపడుతున్నా, వాపు, నొప్పి, మచ్చలు, దగ్గు, ముఖ వ్యాధులు, ఆనెలు, కళ్ళ జబ్బులు, ఫిట్సు, స్త్రీల ముట్టుకుట్టు నొప్పి, బుతు వ్యాధులు, పిల్లలు లేకపోవుట, దాంపత్య సుఖం లేకపోవుట, శరీర అవయవములు వుండవలసిన సైజులో వుండక పోవుట, వూబగా పెరుగుట, చర్మవ్యాధులు (అన్ని రకాలు), రక్తం విషతుల్యమగుట, మూలశంక మొదలుగాగలవ్యాధులకు వీరు నాడీ పరీక్షలో నిర్ణయించి వైద్యము చేయుదురు.

గమనిక: ఇతర వైద్యశాలలో గాక, అనేక మొండి వ్యాధులను వీరు నయము చేసియున్నారు. యోగ్యతా పత్రములు గలవు. పరీక్ష ఫీజు రూ. 15. మందుకు వ్యాధి ననుసరించి రూ. 67 మొదలు రూ. 155. చికిత్సకు చార్జి చేయుదురు. మావద్ద మందు తిన్న వారి నెవరినైనా కనుక్కుంటే చెప్పగలరు.

కాని మా వైద్యశాల స్థాపించి 25 సం. లు అయింది. గాన ఈ సంవత్సరములో మార్చినెల సిల్వర్ జూబిలీ ఇయర్‌లో పేదల మానంగా నిర్ణయించి, ప్రత్యేకంగా పేదలకొరకు క్యాంపు వేయుచున్నాము. ఇది ఈ నెల మాత్రమే. ఏప్రిల్‌నుండి మామూలు రేట్లే. కాన ఈ విషయం గుర్తించి, పేదవారలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.

ఈ నెల పరీక్ష ఫీజు రూ. 5 మాత్రమే. మందు ఖర్చు రూ. 10. మాత్రమే. ఈ నెలలో బుక్ అయిన ప్రతి రోగికి, పూర్తి నివారణ అయ్యేవరకు నెలకు అదే రూ. 10 లు చికిత్స చేయగలరు. ( పథ్యంలేదు )

క్యాంపుల వివరం : 5 వ తేదీ: కర్నూలు: ఉడిపి హోటల్ — 6 వ తేదీ: గుంతకల్లు: శ్రీ లాడ్జి—7 వ తేది : కడప : ద్వారకాలాడ్జి —8 వ తేది : తిరుపతి : ప్రతాప్ లాడ్జి (బస్ స్టాండ్ ఎదురుగా )— 9 వ తేది : నెల్లూరు : రాఘవ విహార్— 10 వ తేది : ఒంగోలు : హోటల్ అభిలాష్— 11 వ తేది : గుంటూరు : ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్— 12 వ తేది : ఏలూరు : వసంత మహల్ లాడ్జి—13 వ తేది : కాకినాడ : ద్వారకా లాడ్జి— 14 వ తేది : వైజాగ్ : బృందావన్ లాడ్జి, డాబా గార్డెన్స్— 15, 16 తేదీలు : రాజమండ్రి : శాంతి నివాస్— 17 వ తేది : విజయవాడ : మాడరన్ కేఫ్, గాంధి నగర్ — 8 వ తేది : ఖమ్మం : శేషమహల్ లాడ్జి (మయూర్ కేఫ్ )—19 వ తేది : వరంగల్: హోటల్ నటరాజ.
ఉదయం 8 గం. నుండి సా. 5 గంటల వరకు సంప్రదించవచ్చును.

## ఎస్. ఎస్. రావూస్ క్లినిక్

ప్లాట్ నెం. 471, జ్యూబిలి హిల్సు,
హైదరాబాద్-500 034.

పుస్తున్నట్టే అరుస్తూ ఆకాశంలోకి ఎగిరాయి. అలా అలా వెళ్ళిపోయాయి.

రంజీని భుజాన వేసుకుని మోయలేక పోయాను. బోటు మోయలేకపోయింది. తెడ్డు పడలేక పడుతోంది.

సంయుక్త రంజీని చంపింది—తన శీలం తనకి కొంగు బంగారమే కావచ్చు. నా రంజీ ప్రాణంకంటే గొప్పదని నే ననుకోను.

ఆ మర్నాడే బంగళా ఇంట్లోంచి పలాయనం చేశారు.

వాడి చిలిని వాడి బిళ్ళంగోడులోనే అంటిస్తున్న అయ్య గుండె లిపిపోయి, ఆ నెల తిరక్కముందే ...

వాడు నలుపు, నేను ఎరుపు. అనన పరంగా పెద్దవాణ్ణి చేసి లనని ఇలా చివరి నరకూ మోయించుకన్నాడు. వాడూ, నేనూ కవల పిల్లలం.

అందుకే వాడి బాధను బతుకుతూ, భరిస్తూ సంయుక్త చావుతో సంబంధం కుదుర్చుకన్నాను. తను కనబడితేచాలు— ఎలా అని ఆలోచించను. ఆ క్షణంలో ఎలా వీలైతే అలా ...

• • •

అదృష్టవశాత్తూ నా గుండెలో బరువునీ, నన్నూ మోయగల చోటు దొరికింది. చప్రాసీగా నైతేనేం ... అలా సైన్యంలో చేరిపోయి ఏణ్ణర్థంలో హిందీ ఔపాసన పట్టాను. బ్యాండ్ యూనిట్లో సైడ్ డ్రమ్మర్‌గా స్థిర పడ్డాను. రైఫిల్ తుడుస్తున్నప్పుడు, బాయొనెట్ బిగిస్తున్నప్పుడు, చార్జ అంటూ దూకుతున్నప్పుడు ... బంగారు పిచుక ... సంయుక్తే నా టార్గెట్.

ఒంటరిగా నేనూ నాగుండెచప్పుడూ...

"అయామ్ సారీ... నో రమ్ ... మాఫ్ కర్నా... విస్కీ భీ నహీపీతా..."

"క్యోంరే ... పాగల్ .. వై ఫూల్."

"నన్ను నేను మరిచిపోవడం నా కిష్టం లేదు గనుక."

"తెలుగోడివని తెలుసులేవోయ్ ... అదేటనాన్మా ... దేవదాసు కైపు కాదన్న మాట—అదేలే ... వాడు తెలుగోడు కాదనుకుంటానే ... బంగాళీ ... కానీ పార్వతి తెలుసుదోయ్... సావిత్రిలా నుంటుంది."

ఎప్పుడూ ఇవే ... ఇలాంటివే ...

క్యాంటీన్ నించి బయటి కొస్తాను. బారక్సులో దూరతాను. వేళ్ళని సుతారంగా డ్రమ్ మీద కదిలిస్తాను—లేదా సాక్సాఫోన్‌కి గొంతు అప్ప చెపుతాను. అక్కడున్న ఆ ఇన్‌స్ట్రుమెంట్సన్నీ నాకు వచ్చేశాయి.

నా ఒంటరితనం వాటికి తెలుసు— ఏదైనా నాతో పలుకుతుంది.

• • •

మరో ఇరవై ఏళ్ళు ఒక నిట్టూర్పులా గడిచిపోయాయి.

రాజస్థాన్‌లోని ఈ యూనిట్‌కి వచ్చి రెండు నెలలు అయింది.

"సీతమ్మవారికి బంగారు లేడిమీద మనసు పోయినట్టు ఓ. సి. సాహిగారి మిసెస్‌కి నెమలి మీద మనసు పోయింది. బర్డ్ సాంక్చువరీ కెళుతున్నాను. వస్తావా?" అడిగాడు హిందీలో నాయక్ ప్రతాప్‌సింగ్.

నెమళ్ళని దగ్గరగా చూసి ఎన్నాళ్ళయిందో! సరేనన్నాను. నాయక్ యూనిఫారంలో ఉన్నాడు. ఎన్‌ఫీల్డ్ ఆలివ్ గ్రీన్‌ది. నేను సివిల్లో వెనక కూర్చుంటే అసహ్యంగా ఉంటుంది. రెండు నిమిషాల్లో యూనిఫారం వేసుకోవడం అల వాటే—గ్లోవ్స్ కూడా తీసుకున్నాను.

• • •

బర్డ్ సాంక్చువరీ ,.. ఆ బర్డ్ పార్కులో ఎన్ని రకాల పక్షులు! పిట్టలు! వింత వింత అరుపులు. ఏం భాష! అన్నీ జంటలే! ఒకదాన్నొకటి చంపుకోవు. పెళ్ళాం మొగుణ్ణీ... మొగుడు పెళ్ళాన్నీ వంచించవు. అన్యాయం లేదు. మనుషులు ఎంత వెనగ్గా ... ఇంకా నేలమీదే ఉన్నారనిపిస్తుంటుంది.

ఆఫీసులో పని ముగించుకుని వచ్చిన ప్రతాప్‌సింగ్ 'వెళ్దామా' అనడిగాడు.

దూరంగా ఆఫీసు వరండాలో నిలబడి ఇటు చూస్తున్న ఆ మనిషి వేపే చూస్తున్నాను. సింగ్ నన్ను కుదిపి 'క్యోంరే అమనా... కోంయీ చిడియా నహీ... డైరెక్టరీ ... సమురేను ..." అన్నాడు.

అందం ... పొడవు ... టీవి ... ఆ టీవిలో హుందాతనం ... అదే నడక ... 'ఎనిమీ సైటెడ్—టేక్ పొజిషన్' అంటోంది అంతరాత్మ.

"కాహో ... కౌనాహై ..." అన్నాను అటే చూస్తూ.

"అనామీ నాహీ..." అంటూ కవరు తీసి లోపలి లెటర్ హెడ్ చదువుతూ అన్నాడు: "క్యురేటర్ అండ్ డైరెక్టరెస్ సంయుక్తా ..."

కాంప్ అంతా అటెన్షన్‌లోకి వచ్చినప్పుడు, సైన్యం కుడికాళ్ళు ఒక్కసారిగా చేసిన శబ్దం నా గుండెలో మార్మోగింది.

"ఆరామ్‌సే" అనుకుంటూ ఆ రోజు కక్కడే ఉంటానని నచ్చచెప్పి సింగ్‌ని పంపాను.

నాయక్ ఎన్‌ఫీల్డ్ రొద చేసుకుంటూ వెళుతుంటే పిట్టలుకలవరంగా అరిచాయి.

నేరుగా ఆఫీసులోకి వెళ్ళాను. పెద్ద టేబుల్. గోడల మీద రకరకాల పక్షుల పోస్టర్లు ఉన్నాయి.

పత్రిక చదువుతున్న తను తల ఎత్తి చూసింది. యూనిఫారమ్‌లోని నన్ను ఎగాదిగా చూసి పోల్చుకోలేదు. "ఔర్ క్యాహోనా ...? లెటర్ దియానా ..." అంది.

నేను మాట్లాడలేదు. తన కళ్ళలోకే చూస్తున్నాను.

ఎర్రచీర. బ్లౌజు స్లీవ్‌లెస్‌ది. జుట్టు ముడివేసింది. ముక్కుపుడక లేదు. ఎడం చేతికి వాచీ తప్ప మెడలో కూడా ఏమీ లేవు. సన్నగా ... పొడవాటి మెడ ... గడ్డం కింద ఆ నొక్కు ... చెంపల్లో సోయగం ... కళ్ళలో ... కళ్ళలో ఈ అందా లన్నింటితో కాక ఇంకా వీలైనంత తెలివితో ఎంత మందినో చంపగలిగినా అదేమీ కనపడని అమాయకత్వం.

"నా పేరు అమృతం." వచ్చి తెలుగులో అన్నాను. రైఫిల్ కాక్‌చేసినట్టు నా గుండె గతుక్కుమన్న శబ్దం స్పష్టంగా విన్నాను.

నా కళ్ళలోకి సూటిగాచూసకొత్త మంత్రించినట్టే అలాగే బరువుగా లేచి నిలబడింది. పెదాలు పలచగా కదిలాయి. అమృతం అన్న మాటను తనలో తాను అనుకున్నట్టే ...

"వహచానా...?!" మీసాల మీదికి వెళ్ళే చేతిని బలవంతంగా ఆపుకున్నాను. నడుం వెనక నా చేతులు ఒకదాన్నొకటి బలవంతంగా ... కలవరంగా ... నచ్చ చెప్పుకుంటున్నాయి.

"ఎన్నాళ్ళకు ..." అంది పెగలించుకుని. పేలవంగా నవ్వింది. రెప్పలు కొట్టుకున్నాయి.

"చాన్నాళ్ళకు" అన్నాను.

'ఇంటికి వెళ్దాం' అంటూ జరిగి ఇవతలికి వచ్చింది. ప్యూన్స్ పక్కకి జరిగారు.

తను ముందు ... నేను వెనక ...

నా మనసు... స్టేట్ ఫ్యూనరల్ ట్యూన్ను పలుకుతోంది.

దగ్గర్లోనే క్వార్టర్సు.. పెద్ద కాంపౌండు.

ఇంటి ముంగిట్లో తెల్లటి పావురాళ్ళు తారట్లాడుతున్నాయి. తన భుజాంమీద వచ్చి వాలాయి. తలవెంట్రుకల్లో పావురాయి కాలు చిక్కుకుని టపటప రెక్కలు కొట్టుకుంటుంటే జాగ్రత్తగా తీసి వదిలేటప్పుడు పైట జారింది.





వెలువడింది!

ఎన్.ఆర్.నంది

కాంచనగంగ

రూ.16-00 M.O చేసిన పోస్టుఖర్చులు V.P.P పెడతాము.

పబ్లిషర్స్:- పద్మజ పబ్లికేషన్స్.

ఏలూరురోడ్::విజయవాడ-2

ప్రతులకు : అరుణా పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

నా మనసు జివ్వు మంది. తనూ యించుకున్నాను. 'హుఁ! ఎంత సుకుమారి!'

కర్టెను పక్కకి తొలగించి లోపలి కెళ్ళింది.

నేను బయటే ఉన్నాను. సైడ్ డ్రప్ బాక్స్‌లో కంపరంగా మోగి అనూహ్యంతం ఒక్కసారిగా ఆగినట్టు వేళ్ళు ... చేతులు చకచకా గ్లోవ్స్‌ని తీసి తొడుక్కున్నాయి.

"లోపలికి రండి..."

వెళ్ళాను. ఇంకెవరున్నారో ... ఎలా తిరిగి వెళ్ళాలో ... ఇవన్నీ ఆలోచించడం లేదు. అలా ఆలోచిస్తే నాది ట్రెయినింగ్ కాదు.

కూర్చోమన్నట్టు చూసింది. నేను కూర్చున్నాక తను ఎదురుగా సోఫాలో కూర్చుంది.

మెడ అలవోకగా ఒక వైపు తిప్పుతుంటే, నా చేతులు జివ్వుమంటూ లాగాయి. గాలి ఆడనట్టు పెదాంతో సన్నగా పూదుకుని, పైట సర్దుకుని పలకరింపుగా చూసింది.

"ఎలా ఉన్నారు?" అంది.

నేను తదేకంగా, నిశ్చలంగా, ఎక్కుపెట్టిన విల్లులా నురెటూ చూపులు తిప్పలేదు.

"ఎక్కడుంటున్నారు? దగ్గర్లోనేనా? ఈ రాత్రికి ... అబ్బ ... మిమ్మల్ని చూశాక ... నా కెంత ... నా కెంత సంతో ..."

సడెన్‌గా ఆగింది. చలనం లేని నన్ను చూస్తూ సందేహంగా ... నా భావాలు తనని తట్టినంత కంపరంగా ... భయంగా ... తడబడుతూ ... పలచగా నవ్వుతూనే అంది.

"ఏమిటి... నన్ను ... నన్ను ... చంపేట్టు చూస్తున్నారు?"


"అ ... వు... ను..." నా గొంతు ట్రంపెట్‌లా ... పెద్దగా ఎందుకన్నానిపించింది. అంటే ఏంలే అనిపిస్తోంది.

విస్తుపోయింది. పాలిపోయింది. పెదాలు సన్నగా వణికాయి. పరిశీలనగా నన్ను చూడాలన్నట్లు బలవంతంగా ముందుకు వంగి ... నురేమీ తోచక ... నిస్సహాయంగా సోఫాలో వెనక్కి వాలింది. పైట జారింది.

కళ్ళవెంట నీళ్ళొస్తున్నట్లు రెప్పలు చెప్పక చెప్పాయి. 'ఏడ్చావులే' అనుకున్నాను.

వెక్కి వెక్కి ఏడ్చింది. నాలుగు... ఆరు నిమిషాలు.

తెప్పరిల్లుకుని "తలుపు మూస్తారా" అంది.



ఫోటో: ఎమ్. విశ్వనాథ్

సందేహించాను. 'నన్ను కూడా... రివాల్వర్ లాంటి దుండేమో ... చస్ ... ఆనేదో' అనుకుంటూ తలుపు బోల్టు చేశాను. గ్లోవ్స్ సర్దుకుంటూ కూర్చున్నాను.

"రంజీని ... నేనే ... చంపేను."

నేను కదల్లేదు. చివరిసారిగా ఏదో చెప్పుకుంటోంది.

"నిన్న ... జరిగినట్టే ఉంది. ఆ రోజు కొబ్బరి బొండాలు కోస్తూ అంత ఎత్తునుంచి నన్ను చూశాడు. తను కనబడగానే ... నేను కదల్లేక...అలాగే... అలాగే తనవేపే చూస్తూ పక్కాలి పీటమీద కూర్చున్నానో ....నిలబడ్డానో నాకే తెలియదు. తను పట్టు జారి... చెట్టుమీద నుండి పడబోతూ, నడుం తాటి పట్టు చిక్కించు కోవడంకోసం సతమతమవుతుంటే కేక వేయబోయాను. అప్పుడు తెలిసింది— స్నానం చేస్తూ అలాగే ఉన్న నన్ను చూస్తూ ... తనకి పట్టు సడలిందని. అంతే ... లోపలికి పరుగెత్తాను.

తను కింద పడ్డాడో ... దెబ్బ తగిలిందో...ఎలా ఉందో అని పలకరించడానికి విలవిల్లాడాను. ఆ రాత్రి వెన్నెల్లో గోడ దగ్గర అలాగే చూస్తూ నిలబడ్డాను. తనూ నిద్రపోకుండా ఇటే చూస్తున్నాడు. నేను చెయ్యి వూపాను.., వచ్చాడు."

సంయుక్త ఆగింది. నేను వింటున్నానో, లేదోనని ఒకసారి చూసింది. అంది: "అవును...అసలు మొదటి చూపులోనే రంజీని నేను ప్రేమించాను!"

"అల్లంత దూరంగా నిలబడ్డాడు. నేనే దగ్గరికెళ్ళాను. రెండు చేతుల్లోనూ ముఖాన్ని తీసుకుని పిచ్చిగా ముద్దెట్టుకున్నాను.

రంజీ కౌగిలి వదిలించుకుని లోపలికి నడిపించాను."

సంయుక్త ఆగింది. పెదిమ నొక్కసారి పంటితో నొక్కుకుంది. జాలి పుట్టించేట్టు చూసింది. తనప్పుడు కేవలం ఒక ఆడ...నేను మగ కాదని చెప్పేంత నైర్మల్యం తన ముఖంలో స్పష్టంగా కనపడింది తటపటాయిస్తున్నట్లనిపించలేదు ...ఏమిటో...

"నేను జుత్తు సవరిస్తూ...గోముగా, చిలిపిగా చూశాను. మళ్ళీ మళ్ళీ ముద్దెట్టుకున్నాను.

మరోసారి...నన్ను... తనలోకి తీసు



కున్నాడు. నేను వద్దనలేదు."

సంయుక్త గుండె ఎగిరెగిరి పడుతూంది. తన వూపిరి మా ఇద్దరి మధ్య నున్న నిశ్శబ్దాన్ని చీలుస్తోంది.

"పెదాలు వదిలి...నా గుండెలో ముఖం దాచుకున్నాడు...నన్ను...పేరుతో పిలిచాడు. నేను వూఁ అంటూ పలికాను. అంతే!...ఆ తర్వాత... నేనెంత... పిలిచినా...

స్వచ్ఛంగా...ఏ ఆచ్ఛాదనా లేని నా శరీరంలో...ప్రాణంతోసహా... కలిసిపోతాడని... కలిసిపోయినప్పుడే నా గుండె ఆవిసి పోయిందని...

ఎంత ప్రాణం లేకపోయినా...నా నిండు కౌగిలిలోని రంజీని విడదీయలేక విలవిల్లాడానని...

ఇదంతా చెప్పాలనిపించేది..." ఒక్కసారిగా భోళ్ళుమంది.

తెప్పరిల్లుకుని "నా కోసం వచ్చిన రంజీని భుజాలమీద మోసుకెళ్ళిన నీకు తప్ప ఇంకెవరికి?"

కళ్ళ వెంట కారుతున్న నీటిని నిర్లక్ష్యంగా తుడిచింది. ఒక నిట్టూర్పు విడిచింది. ఆ నిట్టూర్పులోని వేడి నాకు వూపిరాడనివ్వలేదు. ఒళ్ళు చెమట పట్టింది. గ్లోవ్స్ ఎప్పుడు తీసి వదిలేశానో నాకే తెలియదు.

"అప్పట్నుంచీ నగ్నంగా ఉన్నప్పుడు రంజీ గుర్తుకొచ్చి...రంజీ గుర్తుకొచ్చినప్పుడు...వ్...నాకు నేనే...ఒంటరిగా... జంటలుగా తప్ప ఉండని...ఈ పిట్టల్ని చూసుకుంటూ..."

ఎటో చూస్తోంది.

మా ఇద్దరి మధ్య కాలం గడ్డ కట్టింది

సంయుక్త లేచి సరిగా నిలబడలేనట్లు వూగింది. తల వంచి "మంచి నీళ్ళు కావాలా?" అంది.

నేను తదేకంగా చూస్తున్నాను.

"మర్యాద చేయడం మరిచిపోయాను" అంటూ గదిలోకి దారి తీసింది. కర్టెను తొలగిస్తూ ఆగింది. ఆగడం కాదు... తూలినట్టు కర్టెను పట్టుకుంది. నేను వెళ్ళి...పడబోతున్న తనని పట్టుకున్నాను. నా చేతుల్లో వెనక్కి వాలింది.

"అమలా... నువు...రంజీ... కవల పిల్లల్లా ఉండేవాళ్ళు...కదూ... ఎంతకీ నువు రాక నే నీ బాధ ఎవరికీ చెప్పుకోలేక...ఇన్నాళ్ళూ..."

కళ్ళు తేలిపోతున్నాయి.

అంతకంతకూ బరువవుతున్నట్టున్న తను నా చేతుల్లో జారిపోతుంటే, నేను నిలువెల్లా వణుకుతూ, ఇక పాదివి పట్టుకోలేకపోతూ తనతోపాటే... అపహాయంగా...భయంగా ఒరిగిపోయాను. ★